# వేడుకగా పార్వేట ఉత్సవం



## వెంకన్న తరపున బాణాలు వేసిన అర్చకులు

తిరుమల,జనవరి 16(ప్రభాతవార్త ప్రతినిధి:
అలనాటి వేటను గుర్తుచేసుకుంటూ కనుమపండుగ వేళ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సోమవారం సాయంత్రం పార్వేటమండపం వద్ద వేటకు వెళ్ళారు. మధ్యాహ్నం 1గంటకు ఆలయం నుంచి నాలుగుకిలోమీటర్ల దూరంలోని పార్వేటమండపంకు మలయప్పస్వామితిరుచ్చిలో వేంచేశారు. స్వామి వెంటమరో తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి వేంచేశారు. పార్వేటమండపంలో పూజలు ముగిసిన తరువాత మలయప్పస్వామి ముందుకు కొంతదూరం పరుగెత్తి అర్చకులు బాణాలు వేసి వెనుకకు మూడుసార్లు రావడంతో వేట ముగిసింది. ఈ కార్యక్రమంలో జెఇఓ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఇఇ జగన్మోహన్‌రెడ్డి , డిఇ రవిశంకర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్,విజిఓలు గిరిధర్, బాలిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సొంతూరులో సంక్రాంతి సంబరాలు చేసుకోవాలి

**సంప్రదాయ వారసత్వం.. పశువుల పండుగ**
**సంక్రాంతి ముసుగులో పందేలకు పోవద్దు**
**మాజీ సిఎం చంద్రబాబునాయుడు**



చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరూ తమ సొంతూరులో సంబరాలు జరుపుకోవడం అలవరుచుకోవాలని మాజీ ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్రాంతి సంబరాలను సొంతూరు నారావారిపల్లిలో కుటుంబ సభ్యులతో కలసి జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పండుగలానే జరుపుకోవాలి తప్ప పండుగ పేరిట పందేరాలతో జూదాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. సొంతూరుకు రావడాన్ని అలవరుచుకుని ఇతరులకు స్పూర్తిగా నిలవాలన్నారు. ఇప్పటి జల్లికట్టు ఒకప్పటి పలకల పండుగ, పశువుల పండుగ అన్నారు. అదేవిధంగా సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి కోడిపందేలను కొన్ని ప్రాంతాలలో జరుపుకుంటున్నారన్నారు. అయితే సంక్రాంతి సంబరాల ముసుగులో జూదం ఆడటం మంచిపద్దతి కాదన్నారు. జూదం కుటుంబాలను, జీవితాలను నాశనం చేస్తుందన్నారు. జల్లికట్టు, కోడి పందేలను సంప్రదాయ వారసత్వంగా పరిగణించాలేగానీ పందేలు కాయవద్దని అన్నారు. సంక్రాంతి సంబరాలను సొంతూరులో జరుపుకోవడం పట్ల నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు.

# సాంప్రదాయాలకే సై!

## ఏ.రంగంపేటలో ఉత్కంఠభరితంగా జల్లికట్టు - పోలీసు హెచ్చరికలు బేఖాతర్





చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:
ఆరేపల్లి రంగంపేటలో జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సంబరాలలో అరుదైన ఘట్టం పశువుల పండుగను పోలీసు హెచ్చరికలు భేఖాతరు చేస్తూ సోమవారం గ్రామీణ యువత ఉత్సహంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పోరాటమే చేసింది. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టీ జనంలోకి వదలిపెట్టాడు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్తలను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే బరితెగించి యుద్ధమే చేశారు. ఈ సంబరాలలో పలువురు గాయాలపాలయ్యారు. జల్లికట్టు సంబరాలను పురస్కరించుకుని పదిపట్ల పంచాయతీ సర్పంచ్ బడి సుధాయాదవ్ వ్యక్తిగతంగా 10 వేల వాటర్ బాటిళ్ళను ప్రజలకు అందజేసి దాహార్తిని తీర్చారు. ఈ జల్లికట్టు సంబరాలలో మాజీ మంత్రి అమర్‌నాద్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కార్యదర్శి కొందూరు ప్రవీణ్ రాయల్, టిడిపి గల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కూర్ ధనంజయ రెడ్డి, టిడిపి నాయకులు ఏజి పల్లి బాల, దేవీలాల్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానం పెనుభూతమై ...

## భర్త చేతిలో భార్య హతం! - అనాధలైన చిన్నారులు



భర్త చేతిలో మృతి చెందిన భార్య ఉమామహేశ్వరి,అనాధలైన చిన్నారులు రితిక, విఘ్నేశ్వర్‌లు

శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త
'అనుమానం పెనుభూతమైంది. భార్య ప్రవర్తనను మార్చుకోమంటూ పలుమార్లుహెచ్చరించాడు. అయితే ఆమె ప్రవర్తన మారలేదు. పలుమార్లు పంచాయతీ చేసారు.కానీ తీరులో మార్పు లేదు. ప్రేమించి పెళ్ళాడింది. బంధువే అయినా నిర్లక్ష్యం చేసింది. భర్తమాటను కాదని ఉద్యోగానికి వెళ్ళింది. అక్కడ వేరొకరితో ప్రేమాయణం నడిపినట్లు గుర్తించారు.తీరు మార్చుకోమంటూ హెచ్చరించారు.కానీ ఖాతరు చేయలేదు. దీంతో ఆగ్రహించిన భర్త సోమవారం వేకువ జామున భోగిమంటలకు తెచ్చుకున్న దుద్దుకర్రతో కొట్టి మృత్యువు ఒడిలోకి పంపాడు భర్త . ఈ సంఘటన శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో చోటు చేసుకుంది.సిఐ అంజూయాదవ్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్ టి ఆర్‌నగర్‌లో నివాసముంటున్న చెంగయ్య (30) తన బంధువు ఉమామహేశ్వరి(23)తో సుమారు 8సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికిఇద్దరు బిడ్డలు కుమార్తె రితిక(7), కుమారుడు విఘ్నేశ్వర్(6) ఉన్నారు. ఉమామహేశ్వరి గంగయ్యను ప్రేమించి మనువాడింది.అయితే గత కొంత కాలంగా ఇద్దరి మధ్య ఎడం పెరిగింది. ఉమామహేశ్వరి భర్తను నిర్లక్ష్యం చేసి శ్రీకాళహస్తికి సమీపంలోని శ్రీసిటిలో కొలువుకు చేరినట్లు తమ ప్రాధమిక విచారణంలో తేలిందని సిఐ వివరించారు. అక్కడ చేరినప్పటి నుంచి ఇద్దరి మధ్య వివాదాలు పెరిగాయి.తరచూ గొడవలు చోటు చేసుకున్నట్లు తెలిపారు.పలుమార్లు ఆమె సెల్‌ఫోన్లో సాగిస్తున్న ప్రేమాయణంను గుర్తించి మందలించినట్లు అంతేకాక పక్కనే నివాసముంటున్న తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించినట్లు తమ ప్రాధమిక విచారణలో తెలిపారు.పలుమార్లు ఉద్యోగం మానుకోమని మందలించినట్లు కూడా సిఐ తెలిపారు. ఆదివారం రాత్రి ఇద్దరి మధ్య ఏం గొడవ జరిగిందో ఏమో తెలియదు కానీ భోగిమంటలకు తెచ్చుకున్న మిగిలిన కర్రల్లో ఓ దుద్దుకర్రతో చెంగయ్య ఒకే దెబ్బతలపై వేయటంతో ఉమామహేశ్వరి మరణించినట్లు తమ ప్రాధమిక విచారణలో తెలిసినట్లు వివరించారు. వీరికి ఇద్దరు బిడ్డలున్నారని వారు భార్యభర్తల మధ్య వివాదాలతో అనాధ లయ్యారని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# షార్‌లో రెండు రోజుల్లో ఇద్దరు సిఐఎస్‌ఎఫ్ జవాన్లు ఆత్మహత్య

## అట్టడుగుతున్న అంతరిక్షకేంద్రం - భద్రతా బలాలలో భయం భయం





తడ (శ్రీహరికోట), జనవరి 16 ప్రభాతవార్త
శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో భద్రతా దళ సిబ్బంది వరుస ఆత్మహత్యలతో అంతరిక్ష కేంద్రం అట్టడుకుతుంది. సంక్రాంతి వేడుకలు ఓ వైపు జరుగుతుంటే మరో వైపు భద్రతా దళ సిబ్బంది వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆదివారం రాత్రి షార్‌లో ఓ సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ చింతామణి (29) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 24 గంటలు గడవకు ముందే సోమవారం రాత్రి షార్ ప్రధాన గేటు వద్ద వికాస్‌సింగ్ (35) అనే భద్రతా దళ సిబ్బంది విధి నిర్వహణలో ఉంటూ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ రెండు సంఘటనలతో రాకెట్ కేంద్రంలో భయం పట్టుకుంది. అత్యంత భద్రతా ప్రదేశంలో ఉండి షార్‌ను కంటికి రెప్పలా కాపాడుకునే సిఐఎస్‌ఎఫ్ జవాన్లు ఈ విధంగా మృతి చెందడం షార్ చరిత్రలో తొలిసారి అని స్థానికులు అంటున్నారు. తిరుపతి జిల్లా పోలీసులు అధికారులు ఈ వరుస సంఘటనలపై నిశితంగా దర్యాప్తు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఆగని గజరాజుల దాడులు ఆందోళనలో రైతులు



సదుం,జనవరి16ప్రభాతవార్త
మండల పరిధిలో గత మూడు రోజులుగా ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో గజరాజుల దాడులు జరుగుతున్నాయి. పంటలు దెబ్బ తింటుండటంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. శనివారం రాత్రి జోగివారిపల్లె పంచాయతీ మార్తువారిపల్లెకు చెందిన మురళీ,లోకనాథ,పెద్దబ్బలకు చెందిన చెరకుతోటలు, కొబ్బరిచెట్లు ధ్వంసం చేశాయి. నేపియర్‌గడ్డిని తొక్కినాశనం చేశాయి. అనంతరం ఆదివారం రాత్రి అదే పంచాయతిలోని బాబురెడ్డి, ప్రవీణ్‌రెడ్డిల పంట పొలాల్లో తిరిగి చెరకు పంటను తొక్కివేశాయి. అదేవిధంగా రాతితో కలిపి ఏర్పాటుచేసిన ఇనుప కంచెను విరిచి వేశాయి. సోమవారం నాయనివారిపల్లె పరిసర ప్రాంతాలలో ఏనుగులు ఉన్నట్లు తెలియడంతో గ్రామస్థులు భయాందోళనలు చెందుతున్నారు. సోమవారం సాయంత్రం అటవీ సిబ్బంది వచ్చి తోటలను పరిశీలించారు. నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సాంప్రదాయంగా గోపూజలు



తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:
హిందూ సాంప్రదాయంలో 16వేల దేవతలు కొలువైన గోమాతను పూజిస్తే సకలశుభాలు కలుగుతాయని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. కనుమపండుగ సందర్భంగా సోమవారం ఉదయం తిరుమలలోని గోశాలలో గోపూజలో సుబ్బారెడ్డి పాల్గొనగా, తిరుపతిలోని ఎస్వీగోసంక్షణశాలలో గోపూజలో టిటిడి ఇఓ ఏవిధర్మారెడ్డి, జెఇఓ సదాభార్గవి, అధికారులు పాల్గొన్నారు. ఆవులకు స్వయంగా పసుపు,కుంకుమ రాసి నూతన వస్త్రాలు సమర్పించి పూలమాలవేసి కర్పూర హారతులిచ్చారు.

**ఉష్ణోగ్రతలు**
16/1/2023



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 32 డిగ్రీలు

# స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం - భక్తుల ఆనందహేల





శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త
శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సోమవారం సోమస్కందమూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానమ్మ అమ్మవార్ల గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణంలో భక్తులు విశేష స oఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా విభాగం వద్ద వేలాది మంది భక్తులు ఎదురుసేవలో పాల్గొన్నారు. అంతేకాక ఇదో మేళాలా మారింది. సాయంత్రం మూడు గంటల నుంచే గిరి ప్రదక్షిణకు వెళ్ళిన భక్తులు తిరిగి రావటం కనబడింది. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఆహ్లాదం సమకూర్చే స్థలాలు లేదు కాబట్టి ఎదురుసేవను ఓ మేళాగా మలచుకున్నారు. సువర్ణముఖి నదిలోని ఇసుక తిన్నెల్లో పట్టణానికి చెందిన పురుషులు, స్త్రీలు కలసి సంబరాలు జరుపుకున్నారు. రక రకాలైన ఆటలు, పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఇదో జాతరగా ఇక్కడకు మజిలి దుకాణాలు చేరుకున్నాయి. స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం ముగించుకొని రావటంతో శుకబ్రహ్మాశ్రమం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి వికెసాగర్‌బాబు, వారి సహాచరులు స్వామి అమ్మవార్లను మోసే కార్యక్రమాల్ని చేపట్టారు.

**కోలాటాల్లో శాసనసభ్యుడు:**

గిరిప్రదక్షిణం సందర్భంగా ఆలయం నుంచి ఉత్సవాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ఉత్సాహంగా కోలాటాల బృందాలతో కోలాటమాడారు. పల్లె వాతావరణంలో పెరిగిన ఆయన సంప్రదాయ కళల పట్ల మక్కువ కల్గి ఉన్నారు. కోలాటాలుచెక్కభజనలు, తప్పెట్ల మోతతో దద్దరిల్లింది. ఆయనతో పాటు అంజూరు తారక శ్రీనివాసులు, చిలకా గోపి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**అన్నదానాలు:**

గిరి ప్రదక్షిణం సందర్భంగా కొండ కొనల్లో పలువురు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.వేడాం వద్ద పట్టణ ప్రముఖుడు తీగల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు చక్కగా భోజనం ఏర్పాటు చేశారు.

**గొబ్బెమ్మల నిమజ్జనం:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి నందు గొబ్బెమ్మను ప్రతిష్టించటం కనుమ పండుగ రోజు నిమజ్జనం చేయటం ఆనవాయితి. మారుతున్న కాలానుగుణంగా గిరిప్రదక్షిణం రోజు మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా పార్కు వద్ద నిమజ్జనాన్ని చేపడుతున్నారు.

**ఎదురు సేవ**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన గిరిప్రదక్షణ శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా శుకబ్రహ్మ శ్రమం సమీపంలోని పదహారుకాళ్ళమండపం వద్ద స్వామిఅమ్మవార్లను కొంత సేపు విడిది నిర్వహించారు. మండపాన్ని భక్తులు దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే కైలాసనాధుడు ఇక్కడకు వస్తారు కాబట్టి విశేషంగా హారతులిచ్చారు. తీర్థప్రసాదాలను అందించారు. కాగా పట్టణానికి చెందిన వేలాది మంది ఎదురుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**బంగారం ధరలు**
16/1/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 317
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,800

**కోడిగ్రుడ్ల ధరలు**
16/1/2023



కోడిగ్రుడ్డు :రూ.6.00
1 డజను: రూ.72.00

# అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

కాలువలో పడ్డ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎఎస్ఐ వాసు కథనం మేరకు...నెల్లూరులో పండ్లవ్యాపారం చేసుకొంటూ జీవించే జాఫర్‌హుసేన్(52)కు సోమలలో మొదటి, పుంగనూరులో రెండవ భార్యలున్నారు. ఈనెల 14న అతను సోమల నుంచి రెండవ భార్యవున్న పుంగనూరుకు వెళ్ళాడు. అదే రోజు రాత్రి మొదటి భార్యతో ఫోన్‌లో మాట్లాడాడు. అయితే 15తేదీనుంచి అతని ఫోన్ స్విచ్ఆఫ్ వస్తోంది. ఇదిలా వుండగా చౌడేపల్లి పట్టణానికి కూతవేటు దూరంలోని పలమనేరు మార్గంలో అనంతరాయుని చెరువు వద్దగల బటోనిబావికి ఆనుకొని వున్న కాలువలో గుర్తు తెలియని శవం పడివుండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృతుడు జాఫర్‌హుసేన్ జేబులో వున్న సెల్‌ఫోన్, ఫోటోల ఆధారంగా సోమలవాసిగా గుర్తించారు. కాగా తన తండ్రి మరణంపై అనుమానముందని మృతుడి కుమారుడు అమీద్‌భాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ వాసు తెలిపారు.

## ఘనంగా కనుమ పండుగ



సదుం,జనవరి16ప్రభాతవార్త

మండల పరిదిలో కనుమ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం లేచి పశువులను స్నానాలు చేయించి ఇళ్లకు తీసుకువచ్చారు. అనంతరం ఇళ్ల వద్ద ప్రత్యేకంగా అలంకరించారు. అలంకరన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. చల్లపోశారు. గ్రామాలలోని గ్రామ దేవతల ఆలయాల వద్ద పూజలు నిర్వహించి చిట్లాకుప్పల వద్దకు తోడ్కొని వెళ్లారు. అక్కడ కాటమరాజు దేవరలకు ప్రసాదాలు పెట్టి పూజలు చేశారు. చివరలో చిట్లాకుప్పలకు అగ్గిపెట్టి పశువులకు చూపించారు. ఇళ్లకు తోడ్కొని వెళ్లి పూజలు చేశారు. గ్రామాలలో పిల్లలకు దోశెలు పెట్టి చల్లో చల్లా అంటు పరుగులు పెట్టించారు. కోలాహాలాలు జోరుగా సాగాయి.

## కర్ణాటక మద్యం విక్రేతకు రిమాండ్

చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ వాసు తెలిపారు. ఆయన కథనం మేరకు...పంచాయతీకేంద్రం ఆమినిగుంటలో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న సమాచారం వచ్చింది. దీంతో గ్రామానికి వెళ్ళి దాడి చేసారు. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన జి.సుధాకర్ తన ఇంటి ముందు విక్రయిస్తూ పట్టుపడ్డాడు. అతన్ని అదుపులోకి తీసుకొని రూ. 2518లు విలువ చేయు 90కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీన పరచుకొని ముద్దాయిని పుంగనూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

## బియ్యం తరలిస్తున్న టెంపో బోల్తా



కుప్పంరూరల్, జనవరి 16 ప్రభాతవార్త

తమిళనాడులో పేదలకు అందించే చౌకబియ్యంను కర్ణాటకకు అక్రమంగా టెంపోలో తరలిస్తుండగా వాహనం బోల్తా పడిన సంఘటన సోమవారం జరిగింది. మండలంలోని వానగుట్టపల్లి సమీపంలో ఈ టెంపో వాహనం బోల్తా పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## తెదేపా కార్యకర్త మృతి.. ఆర్థికసాయం



కుప్పంరూరల్, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని నడిమూరు పంచాయతీ వీర్నాగపురానికి చెందిన తెదేపా కార్యకర్త సుబ్బక్క మృతి చెందారు. ఈమె మృతి పట్ల పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తరపున సెక్షన్ ఇన్‌చార్జ్ రాధాకృష్ణమూర్తి ద్వారా ఆమె కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కార్య క్రమంలో సర్పంచ్ జెకె సంతోష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త

తెలుగువారి పెద్ద పండగల్లో ఒకటైన సంక్రాంతి పండగను కుప్పం నియోజకవర్గంలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పండగ సందర్భంగా వివిధ పట్టణాలు, నగరాల నుంచి స్వగ్రామాలకు జనం రావడంతో పల్లెల్లో సందడి కన్పించింది. సంక్రాంతి సందర్భంగా కుటుంబాల్లో చనిపోయిన పెద్దలకు దుస్తులు పెట్టి పూజలు నిర్వహించారు. గ్రామాల్లో అందమైన రంగవల్లులు కన్పించాయి. ఇక సోమవారం కనమ పండగ నాడు గ్రామాల్లో రైతులు పశుసంపదకు చక్కగా స్నానాలు చేయించి వాటికి పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు గ్రామాల్లో సంక్రాంతి సందడి కన్పించింది.

**రామకుప్పం :** మండలంలో సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పొంగళ్లు, భోగిమంటలు వేశారు. పండగ సందర్భంగా ఇళ్లముందర రంగవల్లులు వేశారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు సంతోషంగా పండగను జరుపుకున్నారు. మూడు రోజులపాటు పండగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకునా న్నరు.

## రేపు కుప్పంలో ఎం.పి. మిథున్‌రెడ్డి పర్యటన

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త

రాజంపేట ఎం.పి. మిథున్‌రెడ్డి ఈనెల 18న కుప్పంలో పర్యటిస్తారని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. ఆరోజు సామగుట్టపల్లి సమీపంలోని ఎంఎం మహల్‌లో నాలుగు మండలాల కార్యకర్తలు, నేతలతో పార్టీ సమావేశాలు నిర్వహిస్తారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు తప్పక సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## చంద్రబాబు.. బాలయ్యలను కలసిన తెలుగుతమ్ముళ్లు



కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త

కుప్పం తెలుగుదేశం పార్టీ నేతలు సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లికి అధిక సంఖ్యలో చేరుకుని సందడి చేశారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారితో కుప్పంలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఆదివారం రా త్రి వరకు కుప్పం తెదేపా నేతలు నారావారిపల్లిలోనే గడిపారు.

## ఘనంగా రంగవల్లుల పోటీలు



కుప్పంరూరల్, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని వెండుగంపల్లిలో సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ ధర్మాచారి అధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. సుమారు వందమంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. 56మంది మహిళలకు సర్పంచ్ ధర్మాచారి బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఐరాలలో సినీ హీరో సప్తగిరి హల్‌చల్



ఐరాల, జనవరి 16 ప్రభాతవార్త:

ప్రముఖ సినీ హీరో సప్తగిరి సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వంత మండలం ఐరాలలో సోమవారం హల్‌చల్ చేశారు. సోమవారం మండలానికి విచ్చేసిన సప్తగిరి మండలంలోని తెల్లగుండ్లపల్లె గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన కొంత సేపు యువకులతో కలసి క్రికెట్ ఆడి హల్‌చల్ చేస్తూ అందరిని ఆప్యాయంగా పలకిరించారు. అలాగే ఉబయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రేక్షకులు, అభిమానులకు ఆయన సంక్రాంత శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సప్తగిరి అభిమానులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, జనవరి 16 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు అన్నమయ్య జిల్లా మదనలపల్లెకు చెందిన రుక్మిణీదేవి అనే భక్తురాలు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబుకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చంద్రబాబు కార్యదర్శి మనోహర్



కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కార్యదర్శి మనోహర్ తనలోని మానవత్వాని ్న మరోమారు చాటుకున్నారు. ఆదివారం కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో రాజుపేటరోడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఓ యువకుడికి తీ వ్రగాయాలయ్యాయి. అదే మార్గంలో కారులో వస్తున్న చంద్రబాబు కార్యదర్శి మనోహర్ వాహనంను నిలిపి వెంటనే క్షతగాత్రుడికి ప్రాథమిక వైద్యం అందించి అనంతరం ఆస్పత్రికి తరలించారు.

## రైలు ఢీకొని ఎద్దు మృతి

గుడుపల్లె, జనవరి 16 ప్రభాతవార్త

గుడుపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని ఓ ఎద్దు మృతి చెందింది. సోమవారం గుడుపల్లెలో కనమ పండగ సందర్భంగా పశువులను ప్రదర్శించారు. ఈప్రదర్శనకు వచ్చిన ఓ ఎద్దు రైలు పట్టాలను దాటుతుండగా వేగంగా వచ్చిన రైలు ఢీకొంది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## యువత క్రీడల పట్ల మక్కువ చూపాలి

### - కమాండెంట్ పి.ప్రకాష్



వెంకటగిరి, జనవరి 16, ప్రభాతవార్త:

క్రీడల పట్ల యువత మక్కువ చూపాలని 9వ బెటాలియన్ కమాండెంట్ పి.ప్రకాష్ కోరారు. జీఎన్‌ఆర్ సోషల్ సర్వీస్ వారు కోదండరామయ్య మెమోరియల్ పేరుతో వెంకటగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను కమాండెంట్ ప్రారంభించారు. క్రీడల ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయన్నారు. వాలీబాల్ పోటీలు జీఎన్‌ఆర్ సోషల్ సర్వీసు ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. బెటాలియన్‌లో కూడా వాలీబాల్ పోటీలు నిర్వహిస్తానని తెలిపారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 26 టీములు పాల్గొంటున్నట్లు తెలిపారు. వెంకటగిరి క్రీడలకు పెట్టింది పేరన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బి.జి.రాజులు, సోషల్ సర్వీస్ ట్రస్టు గౌరవాధ్యక్షులు డాక్టర్ రవీంద్రబాబు, విశ్రాంత పీటీ చెంగల్‌రాయులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమూరులో సుబ్రమణ్యం స్వామి గ్రామోత్సవం



వాకాడు, జనవరి 16, ప్రభాతవార్త

వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో సోమవారం సుబ్రమణ్యం స్వామి గ్రామోత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కనుమ పండుగ నాడు మల్లం సుబ్రమణ్యం స్వామి దేవాలయం పరిధిలోని పలు గ్రామాలలో గ్రామోత్సవం జరపడం ఆనవాయితీగా వస్తుందని ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ చిల్లకూరు సాయి రెడ్డి తెలిపారు. తిరుమూరు గ్రామంలోని భక్తులు సుబ్రమణ్య స్వామికి మొక్కులు తీర్చుకుని హారతులు పట్టారు.

## వేనాడుదీవిలో పశువుల పండుగ సంబరాలు





తడ, జనవరి 16 ప్రభాతవార్త

తడ మండలం వేనాడుదీవిలో సోమవారం పశువుల పండగను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేనాడు దీవి ప్రతిసారి గోమాతలను పూజించడంలో ముందుంటుంది. ఈసారి కూడా సాంప్రదాయబద్ధంగా గోపూజలు చేశారు. దీవిలోని శ్రీరంగపెరుమాళ్ ఆలయం నుంచి పశువులను ఊరేగింపుగా తీసుకెళ్లి పులికాట్ ఒడ్డు వరకు తీసుకెళ్లారు. ప్రధాన గ్రామంలోని బావి నీటితో పెరుమాళ్‌కు జలాభిషేకం జరిపి అనంతరం పశువుల ఉత్సవాలు ప్రారంభించారు. మూడు వీధుల్లోనూ తప్పెట్లు, తాళాలతో ఊరేగించి భజనలు చేశారు. సింగారించిన పశువులను రచ్చబండ వరకు తీసుకొచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈసారి పశువుల పండగ సోమవారం రావడంతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారు. సాధారణంగా సోమవారం పశువుల పూజకు మంచిది కాదని నమ్ముతుంటారు. ఈ కారణంగా కొంతమంది ఆదివారం రాత్రి పండగను జరుపుకోగా, మరికొందరు సోమవారం పొద్దుపొడిచేలోగా పశువుల పండుగ జరిపారు. అయితే వేనాడు దీవిలో మాత్రం ఎప్పటిలాగే కోలాహలంగా సంబరం ముగించారు.

## ఘనంగా నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జయంతి

కోట,జనవరి 16 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేర్ విద్యాసంస్థల ప్రాంగణంలో విద్యా సంస్థల వ్యవస్థాపకులు , విద్యా ప్రధాత ,దివంగత పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి 108 జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.బాలకృష్ణారెడ్డి విగ్రహానికి కళాశాల డైరెక్టర్,డాక్టర్,వి.విజయకుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళిర్పించారు.ఈ సందర్భంగా విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి స్థాపించిన ఎన్‌బీకేర్ విద్యాసంస్థల్లో వేలాది మంది చదువుకుని నేడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో స్టాఫ్‌వేర్ అధిపతులు, స్టాఫ్‌వేర్ ఇంజనీర్లుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పలు విభాగల్లో ఉన్నతమైన రంగాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఇంకా చెపుకొంటే పూతే ఐ.ఎ.ఎస్,ఐ.పి.ఎస్‌ల.గా పని చేస్తున్నారని తెలిపారు. బాలకృష్ణారెడ్డి సేవలను గుర్తించిన ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని అందిచిందన్నారు. పేద విద్యార్థులకు విద్యాదానం చేసి విద్యార్థుల హృదయాల్లో



చేరగని ముద్ర వేసుకున్నారన్నారు.ఆ మహానీయుడు అడుగుజాడల్లో నేటి తరం విద్యార్థులు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. బాలకృష్ణారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగా అధిపతులు,నాన్‌టిచింగ్‌స్టాప్,తదితరులు పాల్గొన్నారు.

### వాకాడులో

వాకాడు, జనవరి 16, ప్రభాతవార్త

నేదురుమల్లి ఎన్‌బికెఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జన్మదినం ఆదివారం వాకాడులోఉన్న కళాక్షేత్రం ఆవరణములో ఆయన సమాధి వద్ద పలువురు ప్రముఖులు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పేదల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు. వాకాడు దళితవాడలోని పూరిగుడిసెలో ప్రారంభమైన రాత్రి పాఠశాల, నేడు వివిధ కోర్సులతో జాతీయ స్థాయిలో ఆ విద్యాసంస్థలు గుర్తింపులో ఉన్న విషయం తెలిసిందే. స్వర్గీయ ఎన్‌బికెఆర్‌కు నివాళులు అర్పించిన వారిలోఆయన రెండవ తన యుడు ఎన్. హిమకుమార్ రెడ్డి, వాకాడు పంచాయితీ ఉప ప్రథమ పౌరుడు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, విద్యా సంస్థల్లోని అధ్యాపకులు, సిబ్బంది, బంధువులు, స్థానికులు, రాజకీయ పార్టీల నాయులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఎల్‌కేఆర్‌కు అందరి ఆశీస్సులు ఉండాలి

### - ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి



వెంకటగిరి, జనవరి 16, ప్రభాతవార్త:

న్యాయవాదుల సంఘం కార్యదర్శి లక్కమనేని కోటేశ్వరరావుకు అందరి ఆశీస్సులు ఉండాలని, ఆయన నిండు నూరేళ్ల వర్ధిల్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఎల్‌కేఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆనం పోరాటం వలనే తెలుగుగంగ నీళ్ల నియోజకవర్గ రైతులకు అందుతున్నాయని తెలిపారు. 1999లో ఆనం రైతులకు తెలుగుగంగ నీళ్లు ఇవ్వాలని, ఆత్మ త్యాగానికి సిద్ధపడాలని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఎక్సైజ్ పోలీసుస్టేషన్, కోర్టు, తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల వంటి భవనాలకు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ఆయన జన్మదిన వేడుకల్లో ప్రముఖులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీగా ఎల్‌కేఆర్ జన్మదిన వేడుకల్లో అభిమానులు తరలివచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రనాయుడు, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా షిరిడీ సాయిబాబా తెప్పోత్సవం



వెంకటగిరి, జనవరి 16, ప్రభాతవార్త:

కుమ్మరిగుంట పుష్కరిణిలోని షిరిడీ సాయిబాబా తెప్పోత్సవం కన్నులపండువగా ముగిసింది. సూర్యప్రభ వాహనంపై సాయిబాబా తుమ్మలగుంట పుష్కరిలో విహరించారు. 33 సంవత్సరాల నుంచి సాయిబాబా తెప్పోత్సవాన్ని నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. వేలాది మంది భక్తులు సాయిబాబా తెప్పోత్సవాన్ని తిలకించారు.

# తిరుపతి డివిజన్

# గ్రామాల్లో కన్నులపండువగా గిరిప్రదక్షిణ వేడుకలు



తొట్టంబేడు, జనవరి 16 ప్రభాతవార్త : ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమపండుగ రోజున నిర్వహించే గిరిప్రదక్షిణ వేడుక అత్యంత ప్రజాదరణ పొందుతోంది. ఈనేపధ్యంలో స్వామి అమ్మవార్లు సోమవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి బోయిలపై వెళ్లడంతో కన్నులపండువగా సాగింది. ఆలయం నుంచి బయలుదేరిన తర్వాత తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం, శివనాథపురం, కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, లక్ష్మీపురంల వద్ద స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్ల వద్ద వీరిని కొలువుతీరుస్తారు. గ్రామాల్లో ఉన్న ఉభయదారులు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు చేసుకుంటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. రామచంద్రాపురం గ్రామస్తులు ఇ.సుబ్బలక్ష్మమ్మ, గోపిల కుటుంబసభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు చేయించారు. పల్లకిలో స్వామిఅమ్మవార్లు రావడంతో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గం రంగవల్లులతో నిండిపోయింది. ఓవైపు భక్తులు గిరిప్రదక్షిణకు అశేషసంఖ్యలోతరలిరావడంతో సందడి నెలకొంది. స్వామివారికి పూజలు నిర్వహించే చోట భక్తులకు పులిహోర, చక్కెరపొంగళి, దద్దోజనం, మజ్జిగ, నిమ్మరసం పంపిణీ వంటివి నిర్వహించారు. కైలాసగిరి కాలనీ వద్ద చెంచయ్య యాదవ్ కుటుంబ తరఫున భక్తులకు గుగ్గుళ్లు, మజ్జిగను పంపిణి చేసారు. ప్రతి ఏడాది అంగరరంగ వైభవంగానిర్వహించే కార్యక్రమం కన్నులపండువగా సాగింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవానికి ముక్కోటిదేవతలను ఆహ్వానించడానికే గిరిప్రదక్షిణ జరుగుతుంది. ఏది ఏమైనా సోమవారం గిరిప్రదక్షిణ కన్నులపండువగా జరిగింది. ఉత్సవ మూర్తుల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అంజూయాదవ్, రూరల్ సిఐ, ఎస్ఐలు బందోబస్తును చేపట్టారు.

## అంజూరు మండపం వద్ద అన్నదానం

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త : గిరిప్రదక్షిణలో భాగంగా సోమవారం మాతయ్య సారధ్యంలో భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అన్నదాన కార్యక్రమాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. అంజూరు మండపం వద్ద సుమారు 20 సంవత్సరాల నుంచి మాతయ్య భక్తులకు మోత కూలీలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. ఆయన సేవలను చైర్మెన్ శ్రీనివాసులు కొనియాడారు. మాతయ్యయే కాకుండా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తుల సేవలో తరించటం అన్న దానాలు, మజ్జిగ దానాలు, నీళ్ళు అందించారు. అన్ని దానాల కన్నా భక్తుల సేవ మిన్న అని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు కంఠా ఉదయ్, పుల్లయ్య, సిద్దులు గారి ప్రసాద్, సూరాగారి రమేష్, వేయటం బాల, ముత్యాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విడిది మండపం వద్ద దేవస్థానంచే భోజనాలు



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాత వార్త : 'ప్రతి ఏడాది గిరిప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్లను మోసిన బోయిలకు, గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దేవస్థానం భోజనంను దేవస్తానంలో తయారు చేసి సరఫరా చేసేవారు. అయితే ఈ సారి సమయస్ఫూర్తితో ఇఒ వికె సాగర్‌బాబు భోజనాలను అంజూరు మండపం వద్దనే తయారు చేయించారు. సమయానికి అందరికి భోజనాలు అందించారు. కమ్మగా తయారు చేసిన భోజనాలను చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు వడ్డించి ప్రారంభించారు. అంజూరు వారి మండపం వద్ద స్వామి అమ్మవార్లను విడది చేసారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దారి పొడవునా భక్తులకు మంచినీళ్ళు, పండ్లు, మజ్జిగలను అందించామని చైర్మెన్, ఇఒలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వారితో పాటు పాలకమండలి సభ్యులు సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, పాండు, లక్ష్మీపతి, రవి, వెంకటసుబ్బయ్య, కిరణ్, హరి నాయుడు, ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఒలు సతీష్‌మాలిక్, మల్లికార్జున్, టెంపుల్ ఇన్సె పెక్టర్లు హరినాయుడు, నాగభూషణం, వెంకటముని, సుదర్శనం, ప్రధానార్చకులు సంబందం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేదపండితులు మారుతీ శర్మ, చరణ్‌శర్మ, అర్చకులు గోవిందశర్మ, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఏఇఇ వేణుగోపాల్, వర్క్ ఇన్సె పెక్టర్లు ప్రతాప్, సూర్యప్రకాష్, పార్టీ నాయకులు కందాటి ఈశ్వర్‌రెడ్డి, స్వర్ణమూర్తి, కంఠా ఉదయ్‌కుమార్, సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి..సైకిల్ రావాలి..బ్యానర్ల ఏర్పాటు




.శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : సైకో పోవాలి..సైకిల్ రావాలని అనే నినాదంతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద ఇతర ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా వినూత్నరీతిలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు బ్యానర్లు ఏర్పాటు చేశామని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతాలమ్మ ఆలయం ముందు టీ స్టాల్ వద్ద కార్గిల్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ కార్యాలయం ముందు, వివింసి సర్కిల్ వద్ద, బేరివారి మండపం, బాబుఅగ్రహారం కోనేరు, వైకాపా విగ్రహం వద్ద, గాలిగోపురం, బజారువీధి, అంబేద్కర్ సర్కిల్, పొన్నాలమ్మ ఆలయం , రైల్వేస్టేషన్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏపి సీడ్స్ బైపాస్‌రోడ్డు వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## థియేటర్‌లో లొల్లి... పోలీసు స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం

### దేశం నాయకులతో సహా ఆరుగురిపై కేసు

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ఓ థియేటర్ వద్ద లొల్లి చేసుకున్న సంఘటనలో కొందరు యువకులను విచారణకు తీసుకురాగా వారికి మద్దతుగా ఓ యువకుడు పోలీసుస్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూయాదవ్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తిలోని ఓ థియేటర్ లో ప్రదర్శిస్తున్న ఓ సినిమాను వీక్షించటానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వారి పార్టీ కార్యకర్తలతో వెళ్ళారు. అయితే అక్కడ వివింపల్లికి చెందిన వెంకయ్య, లోకేష్‌లు తప్ప తాగి ఎంఎల్ఏ సినిమాకు టిక్కెట్లు కొనుగోలు చేసారా? లేదా? కొనుగోలు చేసి ఉంటే ఎన్ని టిక్కెట్లు కొనుగోలు చేసారు. టిక్కెట్లకు సొమ్ములు చెల్లించారా? లేదా? అనే వివరాలు సేకరిస్తుండగా గమనించిన పోలీసులు వారిని అదుపులో తీసుకున్నారు. అయితే వారిని విడిపించుటకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి వారి సహచరులతో వెళ్ళి సిఐతో చర్చించారు. అయితే అక్కడ విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రఘుపై వివింపల్లికి చెందిన కొందరు వారితో పాటు ఇంకొందరు థియేటర్ వద్ద అదుపులో తీసుకున్న వారిని వదలి పెట్టాలని వత్తిడి తెచ్చినట్లు రఘు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వివింపల్లికి చెందిన చందు అనే యువకుడు వారిని వదలి పెట్టాలంటూ ఆర్బన్ స్టేషన్ వద్ద శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వివరించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ అంజూయాదవ్ తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్‌రవి, రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి దశరధాచ్చారి, కెహరిబాబు, వివింపల్లికి చెందిన కత్తి శివ, చందు, రామకృష్ణ, లోకేష్, వెంకయ్యలపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. వివింపల్లికి చెందిన వారితో పాటు తెలుగుదేశం నాయకులు కొందరు వచ్చి అదుపులో తీసుకున్న వారిని వదలిఎపెట్టమని తనపై వత్తిడి తెచ్చినట్లు రఘు అనే కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. తమ విధినిర్వహణకు ఆటంకం కల్గించారంటూ రఘు ఫిర్యాదు చేసినట్లు సిఐ అంజూయాదవ్ వివరించారు.

## మాజీ మండలి చైర్మన్‌ను కలిసిన షాకిరాలీ



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : మాజీ మండలి ఛైర్మన్ షరీఫ్‌ను రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజర్ కార్యదర్శి షాకిరాలీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు సంప్రదాయ ప్రకారం శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా షరీఫ్ మైనార్టీ పై ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న దాడులు గురించి చర్చించారు. అదేవిధంగా దుల్హన్ పథకం ఏ ఆంక్షలు లేకుండా గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందనానరు. అదేవిధంగా రంజాన్‌తోఫా అనేక సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం మైనార్టీలకు మొండిచేయి చూపించిందని పథకాలను అమలుచేసే విధంగా చర్యలుతీసుకోవాలని కోరారు.

## వాడవాడలా ఘనంగా పశువుల పండుగ సంబరాలు



నారాయణవనం, జనవరి 16 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాలలోను సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడవ రోజు సోమవారం పశువుల పండుగను ప్రజలు వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామున పవిత్రస్నానాలు చేసిన తర్వాత కొత్త బట్టలను ధరించి ఒకరికొకరు మకం`సంక్రాంతి, పశువుల పండుగ శుభాకాంక్షలు తెలపుకున్నారు. అనంతరం నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరున్ని ఆలయానికి వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. మహిళలు ఇళ్లముందు రంగుల ముగ్గును ఆకట్టుకొనే విధంగా వేశారు. పశువుల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవిసమేత కల్యాణవేంకటేశ్వరున్ని తిరుచ్చి వాహనంపై అదిరోహించి గ్రామవీధుల్లో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. అంతకుముందు ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొల్పారు. భక్తులు అడుగడుగునా టెంకాయహారుతులు సమర్పించుకున్నారు. భక్తులకు టిటిడి అధికారులు ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ప్రధానఅర్చకులు శ్రీధర్‌భట్టాచార్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి, కనుమ వేడుకలు



నగరి, జనవరి 16 ప్రభాతవార్త: మున్సిపల్, మండల ప్రాంతాల్లో ఆదివారం సంక్రాంతి, కనుమ వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు పొంగళ్లు పెట్టి సూర్యునికి పూజలు చేసి సంక్రాంతిని జరుపుకున్నారు. సోమవారం పశువుల పండుగను నిర్వహించుకున్నారు. స్థానిక చంద్రమౌళీశ్వర ఆలయంలో పశువులను శుభ్రపరచి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



తొట్టంబేడు, జనవరి 16 ప్రభాతవార్త : మండలంలోని చిన్నకన్నలి ఎస్టీ కాలనీకి చెందిన చింతపూడి గోపాల్ భార్య పోలమ్మ(55) అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మండల వైసిపి కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు పోలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మృతురాలి దహనక్రియలకు తన వంతు సాయంగా రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. విషయాన్ని ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## సముదాయంలో గోపూజకు విశేష స్పందన



నారాయణవనం, జనవరి 16 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా మూడవరోజు సోమవారం పశువుల పండుగను సముదాయం గ్రామంలో ఘనంగా నిర వ్వహించారు. సముదాయం గ్రామంలో నిర్వహించిన గోపూజకు భక్తుల నుంచి విశేషస్పందన లభించింది. ఈ సందర్భంగా సుమారు 5పశువులను మంచినీటితో స్నానం చేసిన తర్వాత పుష్పాలు, కుంకమ, పసుపు, కొమ్ములకు రంగులు, బెల్యూన్ కట్టి గ్రామవీధుల్లో ఊరేగించారు. ఇంటింటికి గోవులను తీసుకెళ్లి భక్తుల ద్వారా హారతులు పట్టారు. మహిళాభక్తులు భక్తిశ్రద్దలతో గోవులను పూజించారు. అలాగే నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరుని ఆలయ మాడవీధుల్లోను గోపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మపరిషత్ ప్రచార కార్యదర్శి పరందామరెడ్డి, సముదాయం గాయత్రి సేవా సమాజం భక్తులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంక్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మునికృష్ణయ్య, మోహన్, నీరజ, గణేష్, ఎన్.గంగాగిరిధర్‌యాదవ్, చలపతిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కమ్మకండ్రిగ సంక్రాంతి సంబరాలలో పులివర్తి నాని



రామచంద్రాపురం, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం కమ్మ కండ్రిగలో నిర్వహించిన సంబరాలలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని పాల్గొన్నారు. ఆయనకు టిడిపి సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. శ్రీవిరూపాక్షమ్మ, శ్రీగురప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, టిడిపి చిత్తూరు పార్లమెంటరీ నాయకుడు చినబాబు, నాయకులు కోరా హరిప్రసాద్, రావిళ్ళ గిరినాయుడు, దినేష్, ఢిల్లీనాథ్‌రెడ్డి, ధనంజయరెడ్డి, గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం - జూలియన్ రాజు



రేణిగుంట, జనవరి 16 ప్రభాతవార్త: దేవునికి సమర్పించే నైవేద్యాల్లో అన్నాన్ని మహా నైవేద్యంగా సమర్పిస్తారని అందుకే అన్నదానాన్ని మించిన మహాదానం మరొకటి లేదని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు అన్నారు. జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా రేణిగుంట సీఆర్ఎస్ వద్ద ఉన్న శబరి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నెహ్రూ యువ కేంద్రం చిత్తూరు, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ఉదయం అన్న పదార్థాలను అల్పాహార విందుగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆషా అధ్యక్షుడు జూలియన్ రాజు మాట్లాడుతూ అనాథలకు ఆకలి బాధలనుతీరిస్తే దేవునికి సేవ చేసినట్లే నన్నారు. వృద్ధాశ్రమం నందలి వయోవృద్ధులతో గడిపి వారి అనుభవాలను తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములురాజు, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపునకు ఐటిడిపి కృషి చేయాలి : గాలి భానుప్రకాష్



పుత్తూరు, జనవరి 16 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి నియోజకవర్గ సోషల్ మీడియా (ఐటిడిపి) కృషి చేయాలని టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. సోమవారం ఐటిడిపి రూపొందించిన మన నాయకుడు క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో సోషల్ మీడియా అతి పెద్ద ప్రచార సాధనంగా మారనుందని పేర్కొన్నారు. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, పన్నుల పెంపు, అరాచకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఐటిడిపి సభ్యులను కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు ఊరట లభిస్తుందని తెలిపారు. 2500కు పైగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు చేయించి రాష్ట్ర వ్యాప్తంగా 50వ ర్యాంక్ సాధించిన ఈశ్వర్ యాదవ్‌ను భానుప్రకాష్ అభినందించారు. అనంతరం ఐటిడిపి సభ్యులను భానుప్రకాష్, నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ చెన్నూరు సుధాకర్‌ను గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపినాథ్, నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్లూరు ప్రసాద్‌బాబు, ప్రధాన కార్యదర్శి క్రిష్ణన్, సభ్యులు ఆర్.ధనంజయులు, లీలాప్రసాద్, మాతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, జగత్‌సాయి, సుధాకర్‌యాదవ్, నవీన్, వెంకటేష్‌ప్రసాద్, దామా సునీల్, బి.సుధాకర్, లోకేష్, తనిగైవాసన్, మహేష్, ఢిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



విజయపురం, జనవరి 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన విజయపురంలో ఆదివారం కొండ దేవతకు గ్రామస్తులు పొంగళ్లు పెట్టారు. ప్రకృతి సంపదను కాపాడాలని, కొండలను కాపాడాలని కోరారు. ప్రతి ఏడాది కొండ దేవతకు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. మండలంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పలు గ్రామాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని కోసలనగరం, జంబాద, పాతార్కాడులో యువత ఆధ్వర్యంలో యువతకు, పిల్లలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాఆలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. విజయపురంలో వీధి నాటకాలు, మ్యూజికల్ ఛైర్, యాంకర్లచే డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మండలంలో కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పశువులకు పూజలు చేశారు.

## నేడు గిరి ప్రదక్షిణను రద్దు చేసిన టిటిడి

నారాయణవనం, జనవరి 16 ప్రభాతవార్త :సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా నాల్గవ రోజు గిరి ప్రదక్షిణ( కొండచుట్టు) కార ్యక్రమంను టిటిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేవారు. అయితే ఈ ఏడాది సముదాయంలో వెలసిన టిటిడి ఆలయం మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామి వారి ఆలయంలో మరమ్మతు పనులు జరుగుతున్నది. ఈ నేపద్యంలో కొండ చుట్టుకు నారాయణవనం నుంచి చంపకవల్లీ సమేత పరాశారేశ్వరుడు, సముదాయం నుంచి మరగదల్లీ సమేత అగస్తీశ్వరస్వామి వారిని ఊరేగింపుగా నగరికి తీసుకెళ్లడం ఆనవాయితీ. ఈ సారి అగస్తీశ్వరుని ఆలయంలో జరుగుతున్న మరమ్మతు పనుల కారణంగా గిరి ప్రదక్షణ కార్యక్రమంను రద్దు చేస్తున్నట్టు ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. అయితే నగరిలో జరిగే కొండ చుట్టుకు నారాయణవనం మండలంలోని తుంబూరులో వెలసిన తుంబూరీశ్వరుడు, పాలమంగళంలో వెలసిన పాలీశ్వరస్వామి వారు మాత్రం మంగళవారం తరలివెళ్లనున్నారు.

## రోజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పోటీలకు ఆహ్వానం

నగరి, జనవరి 16 ప్రభాతవార్త: మంత్రి రోజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి, కొండచుట్టు ఉత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. నేడు మంగళవారం ఉదయం 8.30 గంటలకు నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు అందరికి మంచి రుచికరమైన భోజనంతో పాటు ఆకర్షణీయమైన ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడుతుందన్నారు. నగరి, పుత్తూరు మున్సిపల్, నగరి రూరల్, పుత్తూరు రూరల్, వడమాలపేట, నిండ్ర, విజయపురం మండల ప్రజాప్రతినిధులు, కమిటీల చైర్మన్‌లు, రాష్ట్ర డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమైక్యంగా ముగ్గుల పోటీల్లో నగరి యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని వారు కోరారు. పోటీల్లో పాల్గొనే వారు విజయపురం, నిండ్ర మండలాలకు చెందిన వారు ఈ మొబైల్ నెం.9100703665, వడమాలపేట, పుత్తూరు మండలాలకు చెందిన వారు మొబైల్ నెం.8019999969, నగరి మున్సిపాలిటీ, నగరి రూరల్ మండలానికఇ చెందిన మొబైల్ నెం.9642388889లను సంప్రదించాలని కోరారు.

## ఐటీడీపీ క్యాలెండర్ల ఆవిష్కరణ

నగరి, జనవరి 16 ప్రభాతవార్త: నగరి నియోజకవర్గ అధికారిక సోషల్ మీడియా(ఐటీడీపీ) ఆధ్వర్యంలో రూపొందించిన మన నాయకుడు క్యాలెండర్ల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐ టీడీపీ సభ్యుడు, నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్, పరిశీలకుడు చెన్నూరు సుధాకర్‌లను గజమాల, శాలువలతో, పుష్పగుచ్చంతో సన్మానించారు.

## స్వర్ణముఖినదిలో వ్యర్థాలు తొలగించండి



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : పుణ్యక్షేత్రం స్వర్ణముఖి నదిలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని హిందూ ధార్మిక మండలి శ్రీకాళహస్తి కన్వీనర్ గరికపాటిరమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణముఖినదిలోని దివ్యకైలాసగంగ తీర్థంలో పితృదేవతలకు మకర సంక్రాంతి పండుగరోజున తర్పణాలు సమర్పిస్తే పితృదేవలకు ఉత్తమ గతులు కలుగుతుందని శ్రీకాళహస్తి పురాణంలో ప్రస్తావించబడిందని, దీనిని అనుసరించి కొన్ని శతాబ్దాలుగా బ్రాహ్మణుల ద్వారా తర్పణాల ప్రక్రియ జరుగుతోందని అయితే పూర్తికాగానే వాటి యొక్క సామగ్రిని నదీ జలాలలో వదిలేస్తారని అయితే ప్రస్తుతం నదిలోకి వెళ్ళేందుకు సౌకర్యాలు లేక ఆప్రాంతమంతా విడిచిపెడుతు న్నారని దుస్తులు, ఖాళీచేసిన మద్యం సీసాలు, ఇతరత్రా చెత్తాచెదారాలు పేరుకుపోయి అశుభ్రతతో తర్పణాలు వదిలే సమయంలో ప్రతి ఒక్కరు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలుకు అనుగుణంగా సౌకర్యవంతంగా చేయాలని కోరారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



తొట్టంబేడు, జనవరి 16 ప్రభాతవార్త : తెలుగువారి తొలిపండుగ సంక్రాంతి అని అందరు సంతోషంగా జరుపుకోవాలన్నదే ఉద్దేశ్యంతో గ్రామంలో ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించామని మండల ఎంపిపి ఉన్నం నిర్మల తెలిపారు. కనుమపండుగ సందర్భంగా పొయ్య గ్రామంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. పోటీల్లో మొత్తం 23 మంది పాల్గొన్నారు. మొదటి బహుమతి ఏ.గౌరి, రెండో బహుమతి వి.హరిత, మూడో బహుమతి జి.మౌనికలు గెలుచుకున్నారు. ఈసందర్భంగా మండల వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు మాట్లాడుతూ పండుగలు మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. పాశ్చాత్య సంస్కృతిని విస్మరించి భావితరాలకు తెలుగువారి గొప్పతనాన్ని, తెలుగు సంప్రదాయాలు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పులిరాధాకృష్ణ, తీగలవెంకటయ్య, విజయకుమార్, తులసీదాస్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు



కేవీబీపురం, జనవరి 16 ప్రభాతవార్త: మండలంలోని రాయపేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా పాఠశాల బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక స్పృహ, సాంప్రదాయం, సేవాతత్వం వంటి గుణాలు పెంపొందించుకోవాలని కోరుతూ ఈ చిన్న పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి ఏపీ మోడల్ స్కూలులో చదువుతున్న విద్యార్థిని దాసరి సంజన(6వ తరగతి) రెండో బహుమతి, రాయపేడు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసరి ఈశ్వరి, 3వ బహుమతిగా కేవీబీ పురం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రాజుగుంట జీవిత, రాయపేడు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మూర్తప్ప రూపావతి, జి.మునిలక్ష్మిలు గెలుపొందినట్లు తెలిపారు. వీరికి మండలంలోని సీనియర్ జర్నలిస్టు మునిభాస్కర్, ఢిల్లీబాబు, సోషల్‌వర్కర్ దాసరిరఘులు బహుమతులు అందజేశారు.

## కనుమ రోజున గోమాతలకు పూజలు



పుత్తూరురూరల్, జనవరి 16 ప్రభాతవార్త: రూరల్ ప్రాంతంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వీధులు రంగవల్లికలతో ముస్తాబయ్యాయి. రాత్రిపూట పండుగ ముగ్గులు వేయడంలో మహిళలు ఉత్సాహం చూపారు. పెద్దలు, పిల్లలు కొత్త దుస్తులతో కోలాహలంగా కనిపించారు. మహిళలు కొత్త కుండల్లో పొంగళ్లు పెట్టి సూర్యునికి నైవేద్యం పెట్టి సంక్రాంతిని జరుపుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లారు. సోమవారం పశువుల పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. పశువులను శుభ్రపరచి వాటిని అలంకరించారు. కొత్త గంటలు కట్టి వాటి కొమ్ములకురంగులు వేశారు. పూల దండలు వేసి హారతులు ఇచ్చి మొక్కుకున్నారు. వీధుల్లో పశువుల వైభవాన్ని తెలిపే ముగ్గులు వేసి పశువుల పట్ల ఉన్న భక్తిని చాటుకున్నారు. అలాగే పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి కనుమ సందడి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వీధుల్లో వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించింది. పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

# అన్న పూర్ణసమేత నీలకంఠేశ్వరుని గిరి ప్రదక్షిణం...భక్తుల పరవశం



శ్రీకాళహస్తి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామిల కైలసగిరిల ప్రదక్షిణం సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సందర ్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ ్మవార్ల గిరిప్రదక్షిణం నిర్వహించడం అనవాయితీ. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధ ఆలయం అయిన ఊరందూరునుంచి ప్రతి ఏడాది వచ్చే అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామిల గిరి ప్రదక్షిణం అంగరంగవైభవంగా ఏర్పాటు చేశారు. ఉదయం ఊరందూరు గ్రామంలో స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు జనార్ధన్ శర్మ అఖండ హారతిని ఇచ్చారు. ఉత్స వాన్ని దివంగతనేత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు గ్రామంలో వెంటరాగా మేళతాళాలు, తప్పెట్ల మోతతో భారీ ఎత్తున బాణసంచాను కలుస్తూ ప్రారంభించారు. పట్టణంలో స్వామి అమ్మవార్లకు భక్తులు అఖండ హరుతులుఇచ్చారు.కొంత కాలం స్వామి అమ్మవార్లతో పాటు సాగిన గిరిప్రదక్షిణం ఎందుకో ప్రస్తుతం వేర్వేరుగా సాగుతుంది. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణతో సుమారు 23 కిలో మీటర్లు 15 గ్రామాల ప్రజలు పరవశించారు. పులకరించి దర్శించుకున్నారు.

**వాడ వాడల్లో విశేష హారతులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్స వాల్లో కనుమ సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ ఎంతో ప్రాశస్త్యాన్ని కల్గి ఉంది..పట్టణంలోని అడుగుడుగునా భక్తులు హారతులిచ్చారు. తేరువీధిలోని ఆలయ ప్రధానార్చకులు స్వర్గీయ అయ్యావుగురుకుల్ అనే బాబూ గురుకుల్, ఇంటి వద్ద ఉత్స వాన్ని ఆపి విశేష హారతులిచ్చారు.జయరామారావువీధి, వెలమపాళెం వద్ద మహిళలు భారీ సంఖ్యలో స్వామి అమ్మవార్లకు హారతులిచ్చారు. ఓ పండగలా జరుపుకున్నారు. వీధుల్లో ముగ్గులతో ముస్తాబు చేశారు. మామిడి తోరణాలతో స్వాగతం చెప్పారు. అలాగే తెలుగుగంగ కాలనీలోని నాలుగుకాళ్ళమండపం వద్ద ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు స్వాగతం పలికారు. అంజూరు వారి మండపం వేదాం, దక్షిణ కాళి మాత ఆలయం వద్ద గ్రామస్థులు భారీ ఎత్తున స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికారు. పూజలందించారు. స్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు కలగాలని వేడుకున్నారు.

## శివపార్వతుల గ్రామోత్సవం



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్స వం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు, ఇఓ వికెసాగర్‌బాబు, ఆలయ అధికారులు, సిబ్బంది వెంటరాగా ఉత్స వం భక్తుల ఆనందోత్సా హాల మధ్య సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది.ఉదయం నుంచి గిరిప్రదక్షిణలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఆలయానికి చేర్చి అలంకార మండపంలో అలంకరించి గ్రామోత్స వానికి సిద్ధం చేశారు. సోమవారం రాత్రి స్వామి అమ్మవార్ల గ్రామోత్స వానికి పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఈ ఉత్స వం ముందు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వెళుతుండగా ఆలయ ఇన్సె పెక్టర్స్ హరియాదవ్, నాగభూషణం, సుదర్శనం పర్యవేక్షించారు. చెన్నైకు చెందిన భక్తకన్నప్ప భక్త బృందం మహిళలు శంఖం పూరిస్తూ ఉత్స వాన్ని ముందుకు సాగించారు.ఉత్స వం నాలుగుమాడావీధుల్లో

## సింహ వాహనంపై శ్రీ దుర్గ అలంకరణలో ఎల్లమ్మ

**అగరంగ వైభవంగా ఎల్లమ్మ వారి రథోత్సవం**



చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: సత్యప్రమాణాలకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు శ్రీ దుర్గ అలంకరణలో సింహవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి సంక్రాంతి మహోత్స వాలను ఆలయ చైర్మన్ యా రాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ పుట్టా రామకృష్ణా రెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆలయ అర్చకులు అమ్మవారికి వేకువ జామున అభిషేకం జరిపించారు. సాయంత్రం 5.30 గంటలకు అమ్మవారి ఉత్స వమూర్తిని వేంచేపుగా ఆలయ పడికావలికి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధరకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలకు విశేష అలంకరణగావించి శ్రీ దుర్గ అలంకరణలో సింహ వాహనంపై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, బ్యాండుబాజాల నడుమ భక్తుల భజనలతో అమ్మవారి వాహనసేవ కన్నుల పండువగా సాగింది. ఉదయం అమ్మవారి రథోత్స వం భక్తుల ఎల్లమ్మ నామస్మరణల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. దాతలకు ఆలయ చైర్మన్, ఈఓ అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## బొప్పరాజుపల్లిలో రంకేసిన కోడెగిత్తలు

రామచంద్రాపురం, జనవరి 16 ప్రభాతవార్త: : పశువుల పండగను పురస్కరించుకుని బొప్పరాజుపల్లిలో సోమవారం కోడెగిత్తలు రంకేశాయి. పశువుల కొమ్ములకు రైతులు కట్టిన పట్టీల కోసం యువకులు కుస్తీ పడ్డారు. ఉదయం పశువుల యజమానులు తమ పశువులను శుభ్రంగా శుద్దిచేసి వాటి కొమ్ములకు రంగులద్దారు. కొయ్యచెక్కతో తయారు చేసిన పట్టీలకు రంగు కాగితాలు, సినీ, రాజకీయ, వివిధ దేవతా మూర్తుల చిత్రలను అతికించి కొమ్ములకు కట్టారు. అనంతరం భాణాసంచా పేల్చుతూ, డప్పులతో బెదిరిస్తూ యువకుల మధ్యకు పశువులను విడిచిపెట్టారు. యువకులు పట్టీలను సొంతం చేసుకోవడానికి పోటీపడ్డారు. ఈ క్రమంలో పలువురికి స్వల్పగాయాలయ్యాయి. అనంతరం ఆవుల సిద్దయ్య యాదవ్, బడి సుధాయాదవ్‌లచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## లక్షా 60 వేల కుటుంబాలకు పెద్దకొడుకు కానుక

**చెవిరెడ్డి సంక్రాంతి కానుక అభినందనీయం: వై.వి.**



చంద్రగిరి నియోజకవర్గంలోని ఒక లక్షా 60 వేల కుటుంబాలకు పెద్ద కొడుకుగా సంక్రాంతి కానుక బట్టలు అందజేయడం అభినందనీయమని టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. తొండవాడ వద్ద సోమవారం నారాయణీ గార్డెన్స్‌లో ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంక్రాంతి కానుకను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజందరూ సుఖసంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలనే సత్స ంకల్పంతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికీ పెద్ద కొడుకుగా బాధ్యతలు తీసుకుని కొత్త బట్టలు అందించడం బృహత్తర కార్యక్రమం అంటూ ప్రశంసించారు. కరోనా లాంటి ఆపద సమయంలో నేనున్నానంటూ ప్రతి కుటుంబానికి మాస్క్‌లు, మందులు, కాయగూరలు, నిత్యవసర వస్తువులు అందించడం వంటి మహాయజ్ఞం చేసిన చెవిరెడ్డి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నట్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమేంద్ర కుమార్‌రెడ్డి, తొండవాడ డివిజన్ వైసిపి కన్వీనర్ పసల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో కేంద్రమంత్రి డాక్టర్ భారతిప్రవీణ్



తిరుపతి, జనవరి 16ప్రభాతవార్త: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన కేంద్ర ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవర్‌కు బిజెపి నాయకులు స్వాగతం పలికారు. కేంద్రం నిధులతో జరుగుతున్న నూతన అంతర్జాతీయ స్థాయి రైల్వేస్టేషన్ పనులను ఆమె పరిశీలించారు. బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, చంద్రబాబు, కవిత, మల్లారపు రవిప్రసాద్ , సుబ్రమణ్యంయాదవ్ స్వాగతం పలికి సన్మానించారు.

# పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి బొజ్జలకు లేదు : బియ్యపు



శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త : రాష్ట్రంలోనే తిరుగులేని నాయకుడుగా ఎదిగిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించే అర్హత,స్థాయి బొజ్జలకు లేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధ్వజ మెత్తారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి తన స్థాయి ఏమిటో తెలుసుకొని పెద్దిరెడ్డిని విమర్శిస్తే బాగుంటుందని ఎంఎల్ఏ ఖండించారు. సుదీర్‌రెడ్డి తండ్రి పార్టీలతో సంబంధం లేకుండా పేదలకు పనులు చేశారా? పేదలకు నిజంగానే సేవలందించి ఉంటే ఇంత మంది పేదలు ఉండేవారా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రావటం ఓటర్లను, ప్రజల్ని మోసం చేయటం తరువాత హైదరాబాదుకు పయనమవటం, మళ్లీ హైదరాబాదుకు వెళ్ళి వ్యాపారాలు చేసుకోవటం పరిపాటి కదా? అని ప్రశ్నించారు. వేలకోట్లు సంపాదించుకోవటం మీ వృత్తి అని ఎద్దేవా చేసారు.జన్మభూమి కమిటీల పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కోట్లకు కోట్లు సంపాదింపజేసి శ్రీకాళహస్తి అభివృద్ధి జరగకుండా నాశనం చేసారని ధ్వజమెత్తారు. నేడు జగనన్న వాలంటీర్ల ద్వారా నేరుగా పేద ప్రజల చేతికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల కళ్ళలో అనందం చూస్తున్నారని వివరించారు. బొజ్జల సొంత గ్రామంలోని శివాలయానికి కుంభాభిషేకం చేసే దిక్కులేదు. అలాంటి బొజ్జల, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తున్నారా? పెద్దిరెడ్డి సొంతంగా శబరిమలైకు వెళ్ళలేని భక్తులకు అయ్యప్ప ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో రోడ్లు లేవు. కనీసం సరైన కాలువల్లేన్నారు. జగనన్న అధికారం చేపట్టిన తరువాత పెద్దిరెడ్డి కుప్పం అభివృద్దియే అజెండాగా అభివృద్ధి బాటలో నిలుస్తున్నారని వివరించారు. ఎర్రచందనంతో వెంకటేశ్వరస్వామి ఆస్తులను కాజేసిన బొజ్జల సుధీర్‌రెడ్డి మా పెద్దాయన్ని విమర్శించటం తగునా? అని ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో వీరప్పన్ వారసుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అని ఎవరిని అడిగినా టక్కున చెబుతారన్నారు. అదే వెంకటేశ్వరస్వామి తల్లి వకుల మాత ఆలయం నిర్మించిన ఘనత పెద్దిరెడ్డిది అన్నారు. ఇసుక మాఫీయా గురించి మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి కన్నా ఇసుక మాఫీయా ఎవరున్నారు? అని ప్రశ్నించారు. 2016లో ఏర్పేడు మండలం మునగల పాళెం గ్రామానికి చెందిన 16 మందిని కడుపున పెట్టుకున్న సంఘటనలు మర్చిపోయావా? సుదీర్‌రెడ్డి అని ప్రశ్నించారు. టిట్కో గృహాల గురించి మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డీ మీ పార్టీ హయాంలో కమిషన్లకు కక్కుర్తి పడి పేదలకు ఇచ్చే అపార్టుమెంట్ ఇళ్ళను కూడా పూర్తి కాకుండా అడ్డుకున్నది నీవే కదా? అని ప్రశ్నించారు. జగనన్న పేదలందరికి సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 25వేల మంది పేదలకు ఇంటి స్థలాలు అందజేశారని వివరించారు. బొజ్జల సుధీర్‌రెడ్డి చేసే పనులన్నీ ఆధారాలతో మీడియా ముందు పెట్టిస్తా! రాజకీయం రాజకీయంగానే చేయాలి లేని పోని అబద్దపు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుపెట్టుకో అని శాసనసభ్యుడు బియ్యపు హెచ్చరించారు.

# త్వరలో కొత్త సినిమాతో మీ ముందుకు వస్తా! -సినీ హీరో గల్లా అశోక్ వెల్లడి



తవణంపల్లె, జనవరి 16 ప్రభాతవార్త: త్వరలో కొత్త సినిమాతో మీ ముందుకు వస్తానని సినీ హీరో గల్లా అశోక్ వెల్లడించారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామం మండలం లోని దిగువమాఘంలో అవ్వ, తాతయ్యలు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, గల్లా రామచంద్ర నాయుడు, గ్రామస్థులతో కలసి తాను హీరోగా నటించిన 'హీరో' చిత్రం వార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను హీరోగా నటించిన 'హీరో' చిత్రం విడుదలై ఏడాది పూర్తయిన సందర్భంగా సంక్రాంతి రోజున తమ గ్రామస్తులతో కలసి వార్షికోత్స వ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. మరో వారం రోజుల్లో తాను నటించబోయే రెండవ చిత్రం గురించి వివరాలను ప్రకటిస్తానని గల్లా అశోక్ తెలిపారు. అలాగే మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ గల్లా అశోక్ మంచి నటుడని తెలిపారు. తమ కుటుంబం రాజకీయాలలో వుండగా, తమ వియ్యంకుల కుటుంబం సినీ రంగంలో వున్నందున వారి అడుగుజాడల్లో అశోక్ సినీ రాజకీయ రంగాల్లో ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. ఇదిలా ఉండగా 'హీరో' చిత్రం వార్షికోత్స వం సందర్భంగా గల్లా అశోక్ ఇంటి నుండి రాజన్న పార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమరరాజా అధినేత గల్లా రామచంద్రనాయుడు, పద్మ గల్లా, గల్లా సిద్దార్థ్, అమర ఆసుపత్రి అధినేత్రి గౌరినేని రమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో హోమ మహోత్సవాలు



తిరుపతి,జనవరి 16ప్రభాతవార్త: తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమావారం నుంచి మొదలైన హోమమహోత్స వాల్లో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు పాల్గోని శాస్రోక్తంగా హోమాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం నుంచి ఐదురోజులు వరుసగా గణపతి హోమం, సుబ్రమణ్యస్వామి హోమం, దుర్గ,లక్ష్మీ,సరస్వతి హోమం, నవగ్రహహోమం, దక్షిణామూర్తి హోమం, రుద్ర,మృత్యుంజయ హోమాలు జరగనున్నాయి. టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి దంపతులు నిర్వహించే ఈ హోమాలు సోమవారం నుంచి వరుసగా చేపడతారు.

## ఆకట్టుకున్న చిన్నారుల బొమ్మలకొలువు



తిరుపతి,జనవరి 16ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ మరుసటిరోజు సోమవారం తిరుపతిలోని త్యాగరాజనగర్‌లో కనుమపర్వదినాన చిన్నారుల బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. సాయిశిరీష భాగవతులు లక్ష్మీశృతి బొమ్మల కొలువు అద్భుతంగా అమర్చారు. వీరిని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి అభినందించి, సత్కరించారు. అమ్మమ్మ స్ఫూర్తితో చిన్నారులు ప్రతి ఏటా బొమ్మలకొలువు ఆనవాయితీని కొనసాగిస్తున్నారు.

## సంక్రాంతి వేడుకల్లో మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి కుటుంబం

పెద్దపంజాణి జనవరి 16 ప్రభాతవార్త : మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి తనస్వగ్రామమైన కెలవాతిలో కుటుంబ సభ్యులు,గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తమ ఇంటివద్ద సాంప్రదాయబద్ధంగా అమర్నాథ్ రెడ్డి ఆయన సతీమణి రేణుకా రెడ్డితో కలిసి గోపూజ చేపట్టారు.అనంతరం పలువురికి వస్త్రదానం చేశారు.అనంతరం గ్రామస్థులను సరదాగా పలకరిస్తూ సాంప్రదాయబద్ధంగా గోవులను గ్రామంచుట్టూతిప్పి పూజలు నిర్వహించి కనుమ సంబరాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక.తెలుగువారికి సంక్రాంతి ఎంతో పెద్దపండుగ.ఈ ఏడాదికూడా వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రైతులు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి కుటుంబసభ్యులు నూతనకాల్వ శ్రీనాథ్‌రెడ్డి,పలమనేరు పట్టణ అధ్యక్షుడు బలరాం(కుట్టి),తెదేపా ఎంపిటిసి కెలవాతి సుబ్రమణ్యం, రెడ్డెప్పయాదవ్, ఆదినారాయణ, అనిల్, వెంకటప్ప గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఏటిపండుగ -పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు



నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త : నాయుడుపేటలో సోమవారం ఏటిపండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో స్వర్ణముఖి ప్రాంతం కోలాహలంగా మారింది. గత రెండేళ్లుగా కరోనా కారణంగా ఏటిపండగ వెలవెలబోయింది. ఈసారి మాత్రం కరోనా ప్రభావం లేకపోవడంతో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వర్ణముఖిలో స్టేజిలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నాయుడుపేట నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి సంక్రాంతి పండుగకు వచ్చిన బంధుమిత్రులు అందరూ స్వర్ణముఖిలో నిర్వహించే ఏటి పండగ కోసం వేచి ఉంటారు. స్వర్ణముఖిలో జనాలు పెద్దఎత్తున తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## శివయ్య సేవలో ఆర్టీఐ కమిషనర్

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆర్టీఐ కమిషనర్ చెన్నారెడ్డి దంపతులు విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయాధికారులు ఆయనకు ఆలయ దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామిఅమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి వద్ద వేదపండితులు శేషవస్త్రంతో సత్కరించి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఎఈఓ సతీష్‌మాలిక్ తదితరులు ఉన్నారు.

## మిరపలో చీడల నివారణ



తిరుపతి,జనవరి 16ప్రభాతవార్త: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రబీ కాలంలో ప్రతిరైతు కుటుంబ అవసరాల కోసం మిరపను పరిమితంగా సాగుచేసుకుంటున్నారని, మిరపలో చీడల సమస్యలు ఎక్కువ య్యాయని ,రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం మెరుగు భాస్కరయ్య తెలిపారు. మిరపలో ప్రధానంగా తామర పురుగుల వలన వచ్చే పైముడత,నల్లి పురుగుల వల్ల క్రిందిముడత ,కాయతొలుచు పురుగు, ఎండు తెగులు,కాయ కుళ్ళుతెగులు ఆశించి పంటను విపరీతంగా నష్టపరుస్తున్నాయి. దీనినివారణకు లీటరు నీటికి 2మిల్లీలీటర్లు పిప్రోనిల్ గానీ 2గ్రాముల పెగాసస్‌గానీ, 1.5మిల్లీలీటర్లు ఇందర్‌ప్రిడ్‌గానీ , 0.5గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్ పురుగు మందులలో ఒకదానిని 1మిల్లీలీటరు అమిస్టార్ అనే తెగుళ్ళ మందుతో కలిపి రెండువారాల వ్యవధిలో2సార్లు స్రేచేయాలని కోరారు.

## వేడుకగా గోదా కల్యాణం



తిరుపతి,జనవరి 16 ప్రభాతవార్త: పవిత్రమైన ధనుర్మాసం ముగింపుతో సోమవారం తిరుపతి లోని కోదండరామస్వామి ఆలయంలో గోదా కల్యాణం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో జీయరు స్వాములు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## అభిమాని ఇంట్లో బాలయ్య సందడి



తిరుపతి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు నారావారిపల్లికి విచ్చేసిన సినీహీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సోమవారం చెర్లోపల్లిలో అభిమాని విప్పర్ల లోకేష్ ఇంటికి విచ్చేశారు. మధ్యాహ్నం అభిమాని ఇంట్లో భోజనం చేసి లోకేష్‌ను ఆశీర్వదించారు. తన అభిమాన హీరో తన ఇంటికి రావడంతో చంద్రగిరి బాలయ్య ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లోకేష్ సంతోషానికి హద్దులు లేవు.

## అదుపు తప్పి ఆగి ఉన్న కారుని ఢీకొన్న కారు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**



కేవీబీ పురం, జనవరి 16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కేవీబీ పురంలో శనివారం రాత్రి పిచ్చాటూరు వైపు వస్తున్న కారు అదుపు తప్పి ఇంటి ముందు ఉన్న కారుని ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా.... కేవీబీ పురం గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ సుబ్రహ్మణ్యంరాజు కారును పిచ్చాటూరు వైపు వస్తున్న తమిళనాడు అరుణాచలం నుంచి వస్తున్న కారు శ్రీకాళహస్తి దర్శ నానికి పిచ్చాటూరు మీదుగా కారు ఆర్ఎంపీ డాక్టర్ ఇంటి ముందు పార్కు చేసి వున్న కారును అదుపు తప్పి ఢీకొంది. ఆర్ఎంపీ డాక్టర్ కుటుంబ సభ్యులు ఆ సమయంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తుండగా ప్రమాదం జరగడంతో భయంతో పరుగులు తీశారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపుదాం..నారా లోకేష్



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి ఏటా ఆనవాయితీగా తమ సొంత గ్రామమైన నారావారిపల్లెకు కుటుంబ సమేతంగా విచ్చేసే తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాలును నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కాసరం రమేష్ మరియు వజ్రం కిషోర్‌లు మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలను కష్టాల కడలిలో ముంచెతఆఅ ముప్పతిప్పలు పెడుతున్న వైకాపా ప్రభుత్వ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు ఈనెల 27 నుంచి చేపట్టబోయే 'యువగళం' పాదయాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని కోరుకుంటూ శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలు మరియు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించి శేషవస్త్రంతో సత్కరించారు.

## గ్రణనాధునికి ఘనంగా గ్రామోత్సవం



కాణిపాకం, జనవరి 16 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారికి ఆదివారం రాత్రి గ్రామోత్స వంను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో మకర సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి గ్రామోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం గ్రామస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం స్వామి వారం మూలవిరాట్‌కు ఉభయదారులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే రాత్రి అర్చకస్వాములు సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్స వమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యా దాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన మూషిక వాహనంపై స్వామి, అమ్మ వార్లను వుంచి మంగళవాయిద్యాలు నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమ ంలో ఆలయ అధికారులు, అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు, ఉభయదారులు పాల్గొన్నారు.